జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్లుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

ఐతే.. నాకేంటి..!

-ఎక్సైజ్ దందాలో 'టౌన్ సీఐ' బరితెగింపు!
-డీసీ క్లాస్ పీకినా మారని తీరు..
-రాజకీయ అండ ఉందనే ధీమా
-డిపార్ట్‌మెంట్‌కే చెడ్డపేరు తెస్తున్నారంటూ తోటి అధికారుల విస్మయం..
-కలెక్టర్ సీరియస్!

(శ్రీకాకుళం)

శ్రీకాకుళం ఎక్సైజ్ శాఖలో 'పది రూపాయల' వసూళ్ల పర్వం ఇప్పుడు చిరికి చిరికి గాలివానలా మారింది. జిల్లా కేంద్రంలోనే ఎక్సైజ్ సీఐ గోపాలకృష్ణ అక్రమ వసూళ్ల వ్యవహారంపై వెలువడిన కథనాలు జిల్లావ్యాప్తంగా పెను సంచలనం సృష్టించాయి. ఈ వ్యవహారంపై ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ బుధవారం తీవ్రంగా స్పందించారు. సదరు సీఐని తన కార్యాలయానికి పిలిపించి అందరు ముందు గడ్డిగా మందలించినట్లు తెలుస్తోంది. "ఈ అక్రమాలతో నాకు సంబంధం ఏంటి? అంతా నువ్వు చేస్తున్న పనే కదా! ఇదే కొనసాగితే హెడ్ ఆఫీసుకు రిపోర్ట్ పంపిస్తా" అని హెచ్చరించినట్లు సమాచారం.

నైట్ కాన్ఫరెన్స్‌లోనూ 'వార్నింగ్'.. కానీ బేఖాతరు!

కేవలం కార్యాలయంలోనే కాకుండా, రాత్రి జరిగిన టెలీ కాన్ఫరెన్స్‌లోనూ డిప్యూటీ కమిషనర్ సదరు సీఐ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతోటీ ఎల్లంఘనలు జరిగితే సహించేది లేదని స్పష్టం చేశారు. అయితే, ఉన్నతాధికారి ఇంత సీరియస్‌గా చెప్పినా, సీఐ గోపాలకృష్ణలో ఏమాత్రం మార్పు రాకపోవడం గమనార్హం.

హైగా అధికారుల వద్ద తలవంచి వచ్చిన ఆయన, బయట మాత్రం తన ఆహంకారాన్ని ప్రదర్శిస్తున్నారు.

'వార్తలు రాస్తే నాకేం కాదు.. చూసుకుంటా!'

తన స్టేషన్ పరిధిలోని నిబ్బంది మద్యం షాపుల యజమానుల వద్ద మాట్లా డుతూ సీఐ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు కలకలం రేపుతున్నాయి. "నాకేం భయం లేదు, నాకు రాజకీయ అండదండలు పుష్కలంగా ఉన్నాయి. పైన వాళ్లు ఎన్ని రిపోర్టులు రాసుకున్నా నన్ను ఏమీ చేయలేరు. మీరు మీ పని కానివ్వండి.. నన్ని వరు ఏం చేయగలరు?" అంటూ బహిరంగంగా సవాల్ విసిరినట్లు సమాచారం. వార్తలు రాస్తే ఏమవుతుంది? వాటిని ఆపడం తనకు తెలుసు అనే గర్వం ఆయన మాటల్లో వినిపిస్తోందని విమర్శలు వస్తున్నాయి.

కర్త.. కర్మ.. క్రియ అంతా ఆయనే!

జిల్లాలోని మిగిలిన స్టేషన్ సీఐలు కూడా టౌన్ సీఐ తీరుపై విస్మయం వ్యక్తం చేస్తున్నారు. "డిపార్ట్‌మెంట్ మొత్తానికి ఈయన వల్ల చెడ్డపేరు వస్తోంది. అక్రమ వసూళ్లకు ఆయనే కర్త, కర్మ, క్రియగా మారి వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు" అని తోటి అధికారులే అంతర్గత సంభాషణల్లో చర్చించుకుంటున్నారు. మరోవైపు, ఈ మొత్తం వ్యవహారంపై జిల్లా కలెక్టర్ కూడా అత్యంత సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. సామాన్య ప్రజలను దోచుకుంటూ, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్న ఈ 'రాజకీయ పలుకుబడి' అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీకాకుళం వాసులు డిమాండ్ చేస్తున్నారు.

జైళ్లలో కుల వివక్షకు తావుండకూడదు

-జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా
-జిల్లా జైలును తనిఖీ చేసిన బోర్డ్ ఆఫ్ విజిటర్స్

శ్రీకాకుళం, మార్చి 25 (వార్త): కారాగారాల్లో కుల ఆధారిత వివక్షకు తావుండకూడదని, ఖైదీలందరూ సామాజిక స్పృహతో, సద్భావ దృష్టితో మెలగాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జునైద్ అహ్మద్ మౌలానా పేర్కొన్నారు. బుధవారం ఆయన అంపోలులోని జిల్లా జైలును జిల్లా కలెక్టర్ స్పష్టిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి, 'బోర్డ్ ఆఫ్ విజిటర్స్' బృందంతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. 2023 మాన్యువల్‌లో నిర్దేశించిన నిబంధనల ప్రకారం జైలులోని రికార్డులు, ఫార్మాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జైలులో ఎలాంటి వివక్షాపూరిత పద్ధతులు సాగకూడదని, అందరికీ సమాన సౌకర్యాలు అందాలని అధికారులను ఆదేశించారు.

విచారణ ఖైదీల వివరాలను అడిగి తెలుసుకున్న జడ్జి..

గరవ్వ శిక్షా కాలంలో సగం లేదా మూడింట ఒక వంతు కాలం పూర్తి చేసుకున్న వారి పరిస్థితి ఆరా తీశారు. సత్వర న్యాయ ప్రాప్తి నిర్వహణ తనిఖీ చేశారు. ఎల్‌పీడీఎస్ సభ్యులు క్రమం తప్పకుండా జైలును సందర్శించి ఖైదీలతో సంభాషించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఎల్‌ఎస్‌ఎ కార్యదర్శి కె.హరిబాబు, డీఫ్ మెడికల్ ఆఫీసర్, జైలు సూపరింటెండెంట్, డీఆఓ, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్, ఆర్‌ఆండ్‌బీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

లేని ఖైదీల వివరాలు సేకరించి, వారికి తక్షణమే లెయిల్ దరఖాస్తులు లేదా ఇతర చట్టపరమైన సహకారం కలిగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జైలులోని లీగల్ ఎయిడ్ క్లినిక్‌ల పనితీరు, రికార్డుల నిర్వహణను తనిఖీ చేశారు. ఎల్‌పీడీఎస్ సభ్యులు క్రమం తప్పకుండా

23 తులాల బంగారం, నగదు అపహరణ

అవలింగిలో.. భారీ చోరీ

సారవకోట, మార్చి 25 (వార్త): అవలింగి గ్రామంలో భారీ చోరీ ఘటన కలకలం రేపింది. ఆ గ్రామానికి చెందిన ముద్దాల గొరినాయుడు ఇంట్లో 23 తులాల బంగారం, రూ.1.5 లక్షల నగదు దొంగలు అపహరించారు. బాధితుడు తెలి పిన వివరాల ప్రకారం.. గొరినాయుడు తన తల్లి హేమలత, భార్య పావని, ఆరు నెలల శిశువుతో కలిసి స్వగ్రామంలో నివసిస్తున్నారు. ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తూ వారానికి ఒకటి రెండు రోజులు గ్రామానికి వచ్చి వ్యవహారాలు చూసు కుంటుంటాడు. శనివారం సాయంత్రం హేమలత బంధువుల ఇంటికి వెళ్లగా, ఆదివారం పావని తన శిశువును పక్కింటి బాలుడి వద్ద ఉంచి సమీప కాలువ వద్ద దుస్తులు ఉతికేందుకు వెళ్లి వచ్చింది. సోమవారం హేమలత తిరిగి వచ్చి బ్యాంకు నుంచి తీసుకొచ్చిన రూ.4వేలను కుమార్తెలో పెట్టేందుకు తెరిచి చూడగా, అందులో ఉంచా ల్సిన బంగారు నగలు, నగదు కనిపించలేదు.

దీంతో పెంటనే గొరినాయుడుకు సమాచారం అందించగా, ఆయన మంగళవారం సారవకోట పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలా నికి చేరుకున్న క్లూస్ టీమ్ పరిశీలించి వేలిముద్ర ద్రవ సేకరించింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్త కొనసాగిస్తున్నారు.

31న శ్రీకాకుళంలో మెగా జాబ్‌మేళా

వినియోగించుకోవాలని నిరుద్యోగ యువతకు కలెక్టర్ పిలుపు

శ్రీకాకుళం, మార్చి 25 (వార్త): శ్రీకాకుళంలో ఈ నెల 31న నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను నిరు ద్యోగ యువతీ, యువకులు ఉపయోగించుకోవాలని కలెక్టర్ స్పష్టిల్ దినకర్ పుండ్కర్ సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శ్రీకాకుళంలోని అధ్యర్థరయ డిగ్రీ కళాశాల ప్రాంగ ణంలో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి జాబ్‌మేళా నిర్వహించనున్నారు.

ఈ మేళాలో టెక్ మహీంద్రా, డాక్టర్ రెడ్డీస్, స్కిల్ డునియా, ప్రెస్ మీన్ హెల్త్‌కేర్ సొల్యూషన్స్, నాగార్జున అగ్రికెం, కాన్సెంట్రిక్స్ ఫార్మా, పీఎంకే జ్యూయలర్స్, జోయాలుక్కాస్ , డెక్కన్ కెమికల్, ఐ సాఫ్ట్ సొల్యూషన్ వంటి ప్రముఖ సంస్థలు సుమారు 15 ప్రైవేట్ కంపెనీలు పాల్గొని 500పై చిలుకు ఖాళీలకు నియామకాలు చేపట్టను న్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎస్ఎస్సీ, ఇంటర్మీడియట్, బీటెక్, డిప్లొమా, బి.టెక్, ఎంటెక్, డిగ్రీ, ఎమ్మెస్సీ, కెమిస్ట్రీ చదివిన 18 నుంచి 30 ఏళ్ల మధ్య గల యువతీ యువకులు అర్హులన్నారు. సెలెక్ట్ అయిన వారికి శ్రీకాకుళం, విశాఖపట్నం, శ్రీ సిటీ నెల్లూరు, హైదరాబాద్ నందు ఉద్యోగాలు కల్పిస్తారన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా naipunyam.ap. gov.in వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని, రిజిస్ట్రేషన్ నంబర్, రెజ్యూమే, ఆధార్, విద్యార్హతల ఒరిజినల్స్, ఫొటోస్టాట్ కాపీలు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోతో కలిసి ఉదయం 9 గంటలకు జాబ్ మేళా ప్రాంగణానికి రావాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉదిరి సాయికుమార్ తెలిపారు. మరిన్ని వివరాలకు 9550967353, 8985675886 నంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు.

డీఆర్‌ఓగా విశ్వేశ్వరరావు

- బాధ్యతల స్వీకరణ



శ్రీకాకుళం, మార్చి 25 (వార్త): జిల్లా రెవెన్యూ అధికారిగా వి.విశ్వేశ్వరరావు బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఏలూరు జిల్లా కీతలోటగా పని చేస్తు బదిలీపై ఆయన శ్రీకాకుళం డీఆర్‌ఓగా వచ్చారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ స్పష్టిల్ దినకర్ పుండ్కర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్ ఖాన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన గతంలో వివిధ హోదాల్లో జిల్లాలో పని చేశారు.కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి జేవీ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థూల దేశీయోత్పత్తి లక్ష్యాల సాధనలో..

బ్యాంకర్లు ప్రధాన పాత్ర పోషించాలి

-కలెక్టర్ స్పష్టిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, మార్చి 25 (వార్త): జిల్లా స్థూల దేశీ యోత్పత్తి(జీడీపీ) లక్ష్యాలను సాధించడంలో బ్యాంక ర్లు ప్రధాన పాత్ర పోషించాలని కలెక్టర్ స్పష్టిల్ దిన కర్ పుండ్కర్ సూచించారు. జిల్లాలో 3వ త్రైమాసికా నికి సంబంధించిన జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ), జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డీఎల్‌ఆర్సీ) సమావేశం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్‌ఖాన్‌తో కలసి బుధవారం ఆయన వర్చువల్‌గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి వేగవంతం కావాలంటే వ్యవ సాయం, పరిశ్రమలు, సేవారంగం, స్వయం ఉపాధి పథకాలకు బ్యాంకులు సమయానికి రుణాలు మంజూరు చేయాలని సూచిం చారు. పీఎంఈజీపీ, పీఎంఎఫ్‌ఎంఈ, పీఎంఎఫ్‌ఎంఈ, పీఎం విశ్వకర్మ, పీఎం సూర్యఘర్, స్వయం సహాయక సంఘాలు, వ్యవసాయ, అనుబంధ రంగాలకు సంబంధించిన రుణాలు వేగంగా మంజూరు చేయాలన్నారు. బ్యాంకులు, వివిధ శాఖలు సమన్వయంతో పనిచేస్తే జిల్లా జీడీడీపీ లక్ష్యాలు సులభంగా సాధించవచ్చన్నారు. జిల్లా అభివృద్ధి కోసం అన్ని బ్యాంకులు, ప్రభుత్వ విభాగాలు కలిసి పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. 2026-27 సంవత్సరానికి సంబంధించిన జిల్లా వార్షిక రుణ ప్రణాళిక(పీఎల్‌పీ)ను నాబార్డు తయారు చేయగా, ఆయన వర్చువల్‌గా ప్రారం భించగా, జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రత్యక్షంగా విడుదల చేశారు. నాబార్డ్ అంచనాల ప్రకారం 2026-27 సంవత్సరానికి జిల్లాకు మొత్తం రుణ అవసరం రూ.13,526.92 కోట్లుగా అంచనా వేశారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ పేరూర శ్రీనివాసరావు, డీసీసీ కన్వీనర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ పైడి రాజా, వ్యవసాయ శాఖ జేడీ (ఇన్చార్జ్) సామి, డీఆర్‌డీఏ పీడీ కిరణ్ కుమార్, మెప్మా ఏపీ మెంబరలారా, మత్స్య శాఖ డీడీ సత్యనారాయణ, నాబార్డ్ మేనేజర్ రమేష్‌కృష్ణ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి ఎఫ్ఇ. రాకేష్ కుమార్ కుండ్, అన్ని బ్యాంకుల కంట్రోలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైల్వే గ్రూప్-డి పరీక్షల ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

శ్రీకాకుళం, మార్చి 25 (వార్త): వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, విజయవాడ వారి ఆదేశాల మేరకు జిల్లాలోని రైల్వే రిక్రూట్మెంట్ (గ్రూప్-డి-2026 పరీక్షలకు హాజరుకానున్న అర్హులైన బిసి, ఎస్.సి. ఎస్.టికి చెందిన అభ్యర్థుల నుండి ఉచిత శిక్షణకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ స్టడీ సర్కిల్ జిల్లా వెనుకబడుల తరగతుల సాధికారతాధికారి ఇ.అనూరాధ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను ఏప్రిల్ 2వ తేదీ లోగా ఎ.పి. బి.సి.స్టడీ సర్కిల్, శ్రీకాకుళం వారికి దరఖాస్తు చేసుకోవాలని, 100 మంది అభ్యర్థులకు 2 నెలల పాటు ఉచిత శిక్షణతో పాటు స్టైపండ్ స్టడీ మెటీరియల్ అందించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. రైల్వే రిక్రూట్ మెంట్ (గ్రూప్-డి 2026కి దరఖాస్తు చేసిన అభ్యర్థులు మాత్రమే ఈ ఉచిత శిక్షణకు అర్హులని, అభ్యర్థులను 10వ తరగతిలో వచ్చిన మార్కుల మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తామని తెలిపారు. ఎంపిక కాబడిన అభ్యర్థులకు ఉచిత శిక్షణా తరగతులను ఏర్పాటు చేస్తామన్నారు. అర్హులైన అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు 10వ తరగతి మార్క్ లిస్ట్, కుల ధ్రువీ కరణ పత్రము, ఆదాయ ధ్రువీకరణ పత్రము (రేషంలోగా జారీచేయబడిన) (తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.1,00,000/- లోపు మాత్రమే) ఆధార్, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్, రైల్వే రిక్రూట్ మెంట్ (గ్రూప్-డి 2026 దరఖాస్తు ఫొటోస్టాట్ కాపీ, 2 పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు జతపరచి అభ్యర్థులు ఏప్రిల్ 2వ తేదీ లోగా ఎ.పి. స్టడీసర్కిల్, ఎన్‌టీఆర్ భవన్, 80 ఫీట్ రోడ్, వాంబే కాలనీ, శ్రీకాకుళం కార్యాలయము నందు తమ దరఖాస్తులు అందజేయాలని ఆమె సూచించారు. ఇతర వివరములకు బీసీ స్టడీ సర్కిల్ ఫోన్ నెంబర్లు 83328 52106, 94407 99414లను సంప్రదించాలని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

నైపుణ్యతతోనే యువతకు భవిష్యత్

-పలాస జాబ్ మేళాలో ఎమ్మెల్యే గౌతు శిరీష

పలాస, మార్చి 25(వార్త): యువత తమ నైపుణ్యాలకు పదును పెట్టి, పట్టుదలతో కృషి చేస్తే ఉజ్జ్వల భవిష్యత్తు వారిదేనని, వారి విజయం కేవలం వారి కుటుంబానికే కాక యావత్ పలాస నియోజకవర్గానికి గర్వకారణమని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్) ఆధ్వర్యంలో పలాస ముప్పాలిలో పరిధిలోని విద్యావాహిని డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం – 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నామని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మానస పుత్రికే ఈ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమమని, యువతలోని ప్రతిభను గుర్తించి శిక్షణ ఇస్తే వారు సమాజానికి ఆస్తిగా మారతారని, ఆయన బలంగా విశ్వసిస్తారని శిరీష పేర్కొన్నారు. రానున్న రోజుల్లో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, కేవలం 21 నెలల్లోనే డీఎస్సీ, కానిస్టేబుల్ నియామకాల వంటి ఎన్నో ఉద్యోగాలను ఇప్పటికే భర్తీ చేసామని గుర్తుచేశారు. యువతకు ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలు కల్పించాలన్న దూరదృష్టితోనే నారా లోకేష్ బిటీ, విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారని వివరించారు.

వైఫల్యమే విజయానికి తొలిమెట్టు..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే తన వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటూ విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. "తాను కూడా పీజీ పూర్తి చేసి, గ్రూప్ 1లో ఇంటర్వ్యూ వరకు వెళ్లి కొన్ని కారణాలతో హాజరు కాలేకపోయానని వివరించారు. తన కెరీర్ ముగిసిపోయిందనుకున్నా కానీ, తనలో ఉన్న వైవిధ్యం వృథా కాకేదన్నారు. సరిగ్గా ఏళ్ల తర్వాత ప్రజాసేవ చేసే ఈ అవకాశం తనను వరించిందని చెప్పారు. వైఫల్యాలకు నిరాశ చెందవద్దు, విజయానికి మొదటి మెట్టు అనుకోవాలి," అని ఆమె హితవు పలికారు. వచ్చిన ఏ చిన్న అవకాశాన్ని వదులుకోవద్దని, మొదటి అడుగుతోనే వంద మెట్ల గమ్యాన్ని చేరుకోగలమని సూచించారు.

పలాస గర్వపడేలా ఎదగాలి

'తన పదవికి గొప్పదనం నేను ఎన్ని అధికారాలు అనుభవించానో అన్నది కాదు, తన నియోజకవర్గం నుండి ఎంతమంది యువత ఉన్నత శిఖరాలకు చేరుకున్నారన్నదే తనకు నిజమైన గర్వకారణం," అని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ఏపీటీడీసీ చైర్మన్ వజ్జా బాబు రావు మాట్లాడుతూ ప్రభుత్వం అభ్యర్థులకు కంపెనీల చుట్టు తిరగకుండా కంపెనీలే మీ దగ్గరకు వచ్చే విధంగా కృషి చేస్తున్నారని తెలిపారు.

అదనపు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి బి.చంద్ర మౌళి మాట్లాడుతూ ఏ రంగంలో ఉద్యోగ అవకాశం వచ్చినా నరే దూరంతో సంబంధం లేకుండా అభ్యర్థులు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఉద్యోగంలో చేరి తర్వాత ఉజ్జ్వల భవిష్యత్తును పూదులు వేసు కోవాలని సూచించారు. గతంలో అభ్యర్థులు కంపెనీల చుట్టూ తిరుగుతూ ఉద్యోగాల కోసం పరీక్షలు చేయాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో కంపెనీలే వచ్చి వారికి కావాల్సిన అభ్యర్థులను ఎంపిక చేసుకునే విధంగా పరిస్థితులు మెరుగుపడ్డాయని తెలిపారు. కళాశాల కరస్పాం డెంట్ పైల తిరుమలరావు మాట్లాడుతూ నైపుణ్య అభివృద్ధి సంస్థ అందిస్తున్న కార్యక్రమాలను, యువతలో ఉండాల్సిన నైపుణ్యాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ జాబ్ మేళాకి హాజరైన ప్రతి ఒక్క నిరుద్యోగి యువత ఉద్యోగ అవకాశాన్ని పొందాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ అయిధర గిరిబాబు మాట్లాడుతూ ఏ రంగంలో ఉద్యోగ అవకాశం వచ్చినా నరే దూరం తో సంబంధం లేకుండా అభ్యర్థులు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ అధ్యక్షుడు పీరుకట్ల విఠల్, ఏఎంసీ అధ్యక్షుడు మల్లా శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్ వంకల కూర్మారావు, లొడగల కామేశ్, ఎం.నరేంద్ర, మల్లా కృష్ణారావు, కళాశాల కరస్పాండెంట్ పైల తిరుమలరావు, కళాశాల ప్రిన్సిపాల్ అయిధర గిరిబాబు, కళాశాల డైరెక్టర్, ఏపీ పేరాడ సంధ్యారాణి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి.భగీశ్వరరావు, ఇతర ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గంటపేటలో శ్రీరామాలయ ప్రారంభోత్సవం

టెక్కలి, మార్చి 25 (వార్త): గంటపేటలో శ్రీరామాలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మాతంగా నిర్మించిన ఈ ఆలయంలో భక్తుల సమక్షంలో విగ్రహాలను ప్రతిష్ఠించినట్లు నిర్వాహకులు తెలిపారు. మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ ఈ ఉత్సవానికి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మహోత్సవాలు మూడు రోజుల పాటు కొనసాగనున్నవని, ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు వెల్లడించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేస్తున్నారు.

శ్రీరామనవమి ఉత్సవాల్లో నృత్య ప్రదర్శనకు..

వెంకటేశ్వర డ్యాన్స్ అకాడమీ చిన్నారులు

ఇచ్ఛాపురం, మార్చి 25 (వార్త): పద్మనిస్ఫుర్ బిలాస్‌పూర్‌లో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 27, 28 తేదీల్లో ఇచ్ఛాపురానికి చెందిన వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ విద్యార్థులకు చక్కని అవకాశం మరోసారి లభించింది. నేటికీ 15 సంవత్సరములుగా బిలాస్ పూర్ అన్నపూర్ణ కాలనీ శ్రీరామనవమి ఉత్సవ పూజా కమిటీ పెద్దలు ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలలో వీరు పాల్గొంటున్నారు. ప్రతి సంవత్సరం రెండు రోజులు పాటు ఒకరోజు కూచిపూడి శాస్త్రీయ నృత్యాలు, రెండవ రోజు జానపదాలు, సంబల్ పురిలు జరుగుతుంటాయి. ఈ సంవత్సరం కూడా ఈ అవకాశం వెంకటేశ్వర అకాడమీ బృందానికి అందించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ అధ్యక్షులు దిన్నా గురుస్వామి దంపతులు నాట్య గురువు బలివాడ శ్రుతి పట్నాయక్ ఆధ్వర్యంలో కాచ్చ పూజ శ్రీ. జయలక్ష్మి శ్వేతా రాణి జాగ్రత్త పట్టిన సింధు దీపిక క్షిత్రికార్యామని రమ్యశ్రీ మధుశ్రీయులు పాల్గొంటున్నారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

ఇచ్ఛాపురం మార్చి 25 (వార్త): రానున్న వేసవి లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎంపిపి బోర పుష్పు కోరారు. మండల స్థాయి లో పిలేజ్ వాటర్ సెక్యూరిటీ అండ్ కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ అంశం పై ఒక రోజు శిక్షణ కార్యక్రమం ఎంపిడిఓ కార్యాలయంలోనిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రభాకర రావు డిప్యూటీ ఎంపిడిఓ రాహారావు సర్పంచ్ లు ఎంపీటీసీ లు పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న తెలుగుదేశం నాయకులు

ఇచ్ఛాపురం మార్చి 25 (వార్త): అరకపుర గ్రామంలో అమ్మవారి ఆలయ ప్రారంభోత్సవంలో ఇచ్ఛాపురం మండలం మాజీ ఎంపీపీ దక్షత రిపీరావు, ఏపీ రాష్ట్ర ప్రభుత్వ నాటక అకాడమీ డైరెక్టర్ దక్షత కామేశ్వరరావుగిరిడ్డి, పి.బాబ్జీ, ఎస్ సురేష్ రెడ్డి, ఆర్.దర్శరాజా, బాబూరావు, ఆర్.పుణ్యవాసులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కి ఇబ్బందులు కలిగించిన వాహనాలకు జరిమానా

ఇచ్ఛాపురం, మార్చి 25 (వార్త): స్థానిక వి కే పేట స్టేట్ బ్యాంక్ రోడ్డు లో ట్రాఫిక్ కి ఇబ్బందులు కలిగించిన వాహనాలకు జరిమానా విధించినట్లు టౌన్ ఎస్ ఐ ఎం.ముకుంద రావు చెప్పారు.భారీ వాహనాలు రాకపోకలు కు నిర్ధేశించిన సమయంలో కాకుండా నిషేధించిన సమయంలో రాకపోకలు సాగించరం తో ఒక్కో వాహనానికి 5 వేలు రూపాయల చొప్పున అపరాధ రుసుం విధించినట్లు చెప్పారు.

శరవేగంగా సరుబుజ్జిలి రోడ్డు పనులు

సరుబుజ్జిలి, మార్చి 25(వార్త): సరుబుజ్జిలలో రోడ్డు నిర్మాణ పనులు చాలా వేగవంతంగా జరుగుతున్నాయి. రూ.12 కోట్లు ఖర్చుతో రోడ్డు విస్తరణ, ఆక్రమణ తొలగింపు పనులను చేపట్టారు. ఇందులో భాగంగానే సరుబుజ్జిలి పోలీస్ స్టేషన్ నుంచి అమృతలింగానగర సమీపంలో ఉన్న ఫారెస్ట్ రోడ్డు వరకు అలికాం-బత్తిలి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఈ పనులను నెల రోజుల్లో పూర్తి చేస్తామని ఆర్అండ్బీ డేత నాయక్ తెలిపారు.

మన మూలపేట పోర్టుకు పోదాం పదండి

పలాస, మార్చి 25 (వార్త): మన మూలపేట పోర్టుకు పోదాం పదండి మాజీ మంత్రి డాక్టర్ కీనిది అప్పలరాజు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం జిల్లా పైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మూలపేట పోర్ట్ సందర్శన, బహిరంగసభ కార్యక్రమం కోసం బుధవారం పలాస నియోజకవర్గం ముఖ్య నాయకులతో జరిగిన సన్నాహక సమావేశంలో మత్స్య పాల్పాని నాయుకులకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో పలాస నియోజకవర్గ వైస్సార్సీపీ పరిశీలకులు ఎన్ని ధనుంజయ, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శిష్ట గోపి, పలాస నియోజకవర్గంకు చెందిన వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఆదిత్యుని కల్యాణం

శ్రీకాకుళం, మార్చి 25 (వార్త): ప్రత్యక్షదైవం, ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో అలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు, వేద పండితులు శ్రీ సూర్యనారాయణ స్వామి వారి కల్యాణం బుధవారం సాయంత్రం ఘనంగా జరిపించారు. తొలుత ధ్వజారోహణం పతాకావిష్కరణ, సకల దేవతాహ్వానం, విశేష అర్చన, దిగ్బలి ప్రదానం, హారతి కార్యక్రమములు జరిగాయి. ఈ సందర్భంగా ఇప్పిలి శంకర శర్మ మాట్లాడుతూ బుధవా రం నుంచి శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు ప్రారంభ మయ్యాయన్నారు. కళ్యాణాంగ ధ్వజారోహణం పతాకావిష్కరణ, సకల దేవతాహ్వానం, విశేషార్చన, దిగ్బలి ప్రదానం, హారతిలు జరిగాయని కార్యనిర్వహణాధికారి ప్రసాద్ తెలిపారు.

పంచాయతీ ఈవోకు సన్మానం

సోంపేట, మార్చి 25(వార్త): బారువ మేజర్ పంచాయతీ కార్య నిర్వహణా ధికారి రాజేష్‌ను బుధవారం కొత్తూరులో ఘనంగా సన్మానించారు. బారువా కొత్తూరు గ్రామంలో ఎంతో కాలంగా పరిష్కారం కానీ సమస్యలను ఈవో రాజేష్ ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించిన కారణంగా ఆయనకు ప్రత్యేక సన్మానం చేసి అభినందించినట్లు గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో టీడీ. పెద్దిరే అసోసియేషన్ ప్రతినిధి సేనిన గుణ ప్రసాద్, ఎల్ గోవిందరాజులు పిట్ట పోలయ్య అమరలోకనాథం తోట మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

పశువుల.. అక్రమ రవాణా అడ్డగింత

- రెండు వాహనాలు స్వాధీనం

నరసన్నపేట, మార్చి 25 (వార్త): అక్రమంగా పశువులను తరలిస్తున్న రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై గణేష్ తెలిపారు. బుధవారం ఉదయం నరసన్నపేట సత్యవరం జంక్షన్ వద్ద సాధారణ తనిఖీలలో భాగంగా వాహనాలను తనిఖీ చేస్తుండగా, ఆరు పశువులతో వెళుతున్న రెండు వాహనాలను అడ్డుకున్నట్లు ఆయన వివరించారు. ఈ పశువులను నారాయణవలస నుంచి నుండి ఆలమండ సంతకు తరలిస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న పశువులను కొత్తవలస గోశాలకు తరలించినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

నైరా, బట్టేరులో ఉచిత వైద్య శిబిరం

శ్రీకాకుళం, మార్చి 25 (వార్త): వృవసాయ కళాశాల నైరా ఆధ్వర్యంలో జరుగుతున్న మీరా ప్రత్యేక శిబిరంలో భాగంగా బుధవారం మెడికవర్ ఆసుపత్రి వైద్య బృందంచే ఉచిత వైద్య శిబిరం, దంత పరీక్షా శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా నైరా, బత్తెరి గ్రామ ప్రజలకు మధుమేహం, రక్తపోటు, దంత, గుండె, పల్మనరీ, జనీకే, గైనక్, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది గ్రామస్తులు మరియు విద్యార్థులు చురుకూగా పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో వృవసాయ కళాశాల నైరా అసోసియేట్ డీన్ డా.జి.జోగినాయుడు, స్థానిక గ్రామ సర్పంచ్ (టి.రామానాయుడు), నైరా కళాశాల మీరా అఫీసర్స్ డా. పి. గురుమూర్తి, డా. కె. రవికుమార్, వృవసాయ కళాశాల అధ్యాపకులు డా.రాజేంద్రకుమార్, డా. హేమలత, ఎ. పి. హేమంత్ కుమార్, డా.ఎమ్.లక్ష్మీదుర్గ, డా.వి.ఈ. శ్రావణి, మెడికవర్ ఆసుపత్రి వైద్యులు డా.ఎ.శిరీష, డా. కోట, వృవసాయ కళాశాల విద్యార్థులు, తరితరులు పాల్గొన్నారు.

ఘనంగా సిరిమానోత్సవం

ఆమదాలవలస, మార్చి 25 (వార్త): అందవరంలో నిర్వహించిన సిరిమానోత్సవం ఘనంగా జరిగింది. మంగళవారం సాయంత్రం ప్రారంభమైన ఈ ఉత్సవం రాత్రి వరకు భక్తిశ్రద్ధల మధ్య కొనసాగింది. ఈ సందర్భంగా పలు ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. గత తొమ్మిది రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా నరసన్నపేట శాసనసభ్యులు బగ్గ రమణమూర్తి పాల్గొని ఆసీర్వాదాలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలు భక్తులను ఆకట్టుకున్నాయి.

గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ పై అవగాహన

నరసన్నపేట, మార్చి 25(వార్త): దేవాది ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గుడ్ టచ్ - బ్యాడ్ టచ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్వేచ్ఛ లిటిల్ బర్డ్స్ స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలు విద్యార్థులకు వ్యక్తిగత రక్షణకు సంబంధించిన ముఖ్య అంశాలను వివరించారు. పిల్లలు ఎలాంటి పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలో సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా చైల్డ్ లైన్ హెల్ప్‌లైన్ నంబర్ వినియోగంపై కూడా అవగాహన కల్పించారు. చరవాణుల వినియోగం వల్ల కలిగే నష్టాలు, ఇంటర్నెట్, అపరిచిత సందేశాలు, అపరిచిత వ్యక్తుల వల్ల ఎదురయ్యే సమస్యలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్ వాడీ కేంద్రాల్లో ఒంటి పూట బడులు

ఇచ్ఛాపురం, మార్చి 25(వార్త): మేనమ తీవ్రత నేపథ్యంలో అంగన్వాడీ కేంద్రాలకు హాజరయ్యే చిన్నారులు ఆరోగ్యం భద్రతను దృష్టిలో ఉంచుకొని, ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు ఒంటి పూట బడులు ప్రకటించిందని ఐ సి డి ఎస్ పి ఓ పాప నాయుడు చెప్పారు.ఈ నెల 25 నుండి ఈ ఒంటి పూట బడులు జరగనున్నాయని. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అంగన్వాడీ కేంద్రాలు కొనసాగుతాయని తెలిపారు.

ఘనంగా అభయాంజనేయ విగ్రహ ప్రతిష్ట

ఇచ్ఛాపురం, మార్చి 25 (వార్త): స్థానిక ఉప్పాడ వీధిలో ఘనంగా అభయాంజనేయ స్వామి విగ్రహం ప్రతిష్టా కార్యక్రమం వైభవంగా జరిగింది.వినాయక చవుమ భక్త బృందం అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. కుంకుమ పూజ సింధూర మర్దనం,తమలపాకు ల పూజ విశేష పూజలు అభిషేకాలు హోమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైద్య సాయం కోసం ఎవరూ అధైర్యపడొద్దు

ఎమ్మెల్యే కూన రవికుమార్

ఆమదాలవలస, మార్చి 25 (వార్త): వైద్య సహాయం కోసం ఎవరూ అధైర్యపడొద్దని ఆమదాలవలస నియోజకవర్గ శాసన సభ్యులు, పీయూసీ వైస్ఛైర్మన్ కూన రవికుమార్ స్పష్టం చేశారు. ఆమదాలవలస మండలంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలు కుటుంబాలకు వైద్య భర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన చెక్కులను పంపిణీ చేశారు. ఈ చెక్కులను రవికు మార్ సతీమణి పొందూరు మండల మాజీ ఎంపీపీ కూన ప్రేమ స్వయంగా లబ్ధిదారులు కుటుంబాల ఇంటి వద్దకు వెళ్లి వారిని పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని అండతేశారు.

లబ్ధిదారుల వివరాలు

కర్రి లక్ష్మి-రూ.18,296లు(డోలాడ),బొడ్డేపల్లి యోగేశ్వర్- రూ.2,07, 187లు (కనుగులవలస), బోడసింగి అప్పలనాయుడు- రూ.1,29,384లు (దన్నానపేట), మగపు హేమలత రూ.25,560లు, యండ పుణ్యపతి-రూ.84, 986లు(పంజంగి)లు ఉన్నారు. లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు. అర్హుడైన ప్రతీ కుటుంబానికి వైద్య భర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, కష్టాల్లో ఉన్న ప్రతీ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు.

కళ్యాణ మహోత్సవానికి
కోదండరాముడి ముస్తాబు

సోంపేట, మార్చి 25(వార్త): సోంపేటలో వెలసిన శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా వైభవంగా నిర్వహించనున్న కళ్యాణ మహోత్సవానికి దేవాలయం ముస్తాబయింది. రంగురంగుల విద్యుత్ కాంతుల వెలుగులతో అలుమొన్న శోభయమానంగా తీర్చిదిద్దారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉత్సవాలలో ప్రతిరోజు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. 26న గురువారం సాయంత్రం ఉత్సవాలకు అంకురార్పణ చేయనున్నట్లు ట్రస్ట్ కమిటీ చైర్మన్ టీన అనందరావు తెలిపారు. 27న సుప్రభాత సేవ అభిషేకములు నిర్వహించనున్నారు. 28న విశేష పూజలతో పాటు శాంతి హోమం చేపట్టనున్నారు. సాయంత్రం పొందూరు రాజు ఆధ్వర్యంలో భజన కార్యక్రమం చేపట్టనున్నారు. 29న విశేష పూజలు హోమములు మంగళ స్నానాలు జరిపారణం నిర్వహించనున్నారు ఇదే రోజు సాయంత్రం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 3న చివరి రోజు అన్న సమారాధన నిర్వహించనున్నట్లు తెలిపారు.



చినుకు పడితే చెరువే !

- ఇప్పటికీ మారని కంచిలి మెయిన్ రోడ్డు దుస్థితి!

కంచిలి, మార్చి 25 (వార్త): కంచిలి మెయిన్ రోడ్డు కోసం ప్రభుత్వం కోట్ల రూపాయల భర్చు పెడుతున్న రహదారి తీరు మాత్రం మారడం లేదు. ఎక్కడపడితే అక్కడ గతుకులు, రోడ్డు ఎత్తు పల్లాలు, రహదారికి ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రహదారి కి ఎన్నిసార్లు మరమ్మతులు చేసిన పరిస్థితి మారడం లేదు. బుధవారం మధ్యాహ్నం కురిసిన దిన్నపాటి వర్షానికి రోడ్డు పాడవుగా వర్షపు నీటితో నిండిపోయి చెరువును తలపించే పరిస్థితి ఎదురైంది. వర్షం పడడమే ఆలస్యం.. రోడ్డు అధ్వాన్నంగా మారుతుంది. ఈ పరిస్థితి స్థానిక ప్రజలకు తీవ్ర సమస్యగా మారుతుంది. వ్యాపారులకు మరింత ఇబ్బందికరంగా మారుతున్న పరిస్థితుల్లో ఆర్ అండ్ బి శాఖ అధికారులు పటిష్టమైన నిర్మాణ చర్యలు చేపట్టడం లేదంటూ స్థానికులు విమర్శిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు ఇప్పటికైనా కంచిలి మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు ను మరింతగా అభివృద్ధి చేయాలని కోరుతున్నారు.

గంటపేటలో శ్రీరామమందిర ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే బగ్గ

పోలాకి, మార్చి 25 (వార్త): గంటపేట గ్రామంలో శ్రీ రామమందిర ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థుల ఆహ్వానం మేరకు నరసన్నపేట శాసనసభ్యులు బగ్గ రమణమూర్తి, నియోజకవర్గ సమన్వయకర్త బగ్గ అర్చన హాజరయ్యారు. ఆలయానికి చేరుకున్న వారు స్వామివారిని దర్శియుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై లైటింగ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

-జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్ ఖాన్

శ్రీకాకుళం, మార్చి 25 (వార్త): మార్చి,25: జాతీయ రహదారి పై లైటింగ్, సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్ ఖాన్ జాతీయ రహదారి ప్రాధికార సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ను ఆదేశించారు. జిల్లా రహదారి భద్రత సమావేశం సు వర్యువలీగా ఆయన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారులో కొన్ని కూడలిలో లైటింగ్ తక్కువగా ఉందని, దీని వలన ప్రమాదాలు సంభవిస్తున్నట్లు వెల్లడైనట్లు ఇప్పటికే బిందర్ పిలిచినట్లు జాతీయ రహదారి ప్రాధికార సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ చెప్పారు. సిసి కెమేరాలు రహదారిలో లేవని దాని వలన రహదారిలో ఏమి జరిగినా రికార్డులు ఉండటం లేదని, కొన్ని ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఉన్నప్పటికీ సరిగా పనిచేయడం లేదని వెల్లడైనట్లు పేర్కొన్నారు. జాతీయ రహదారి పై వర్షా కాలంలో వర్షం నీరు నిల్వ అంటుందని, ముఖ్యంగా పెద్దపాడు వద్ద నీరు ఎక్కువగా నిల్వ ఉంటుందని చెప్పగా అదనంగా పంద మీటర్ల పొడవు గల కాలువలు, కల్వర్టులు నిర్మించనున్నట్లు పిడి వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ, తరితర శాఖలు సమన్వయంతో పనిచేసి రహదారి భద్రతకు తగు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రవాణా శాఖ నుండి రిటిపి విజయసారథి, అదనపు ఎస్పీ కె. వి. రమణ, జాతీయ రహదారి ప్రాధికార సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ అధికారులు, జిల్లా అగ్నిమాపక అధికారి మోహనరావు, జిల్లా ప్రజా రవాణా అధికారి సిహెచ్. అప్పలనాయుణ, డిఎంహెచ్ఓ డాక్టర్ కె. అనిత, ఎంవిఐ గంగాధర్ పాల్గొన్నారు.

పంచాయతీలకు చెత్త సేకరణ ట్రైసైకిళ్ల పంపిణీ

పోలాకి, మార్చి 25 (వార్త): గ్రామాలను స్వచ్ఛంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గ రమణమూర్తి తెలిపారు. ఈ మేరకు బుధవారం పోలాకి మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో పంచాయతీలకు చెత్త సేకరణ ట్రైసైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా మార్చడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గ అర్చన, మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కిల్లి వేణుగోపాలస్వామి, రాష్ట్ర నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ నల్లన వెంకునాయుడు, యూనిట్ ఇంచార్జి బోర వెంకట్రావు, తెలుగుదేశం గొరివినాయుడు, అర్జాల విష్ణు, దోల ఉదయ్ భాస్కర్ తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

తామరాపల్లిలో శ్రీరామనవమి ఉత్సవాలకు శ్రీకారం

నరసన్నపేట, మార్చి 25 (వార్త): తామరాపల్లిలోని శ్రీ రామాలయంలో శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు దార్లపూడి సర్వేశ్వర శర్మ తెలిపారు. బుధవారం ఉదయం ఉత్సవాల ప్రారంభంలో భాగంగా మంత్రెరువులతో పందిరి రాట కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు. రేపు సామూహిక కుంకుమార్చన కార్యక్రమం, శుక్రవారం శ్రీ సీతారాముల కల్యాణోత్సవం, శనివారం పట్టాభిషేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

టెక్కలి ప్రభుత్వ పెట్రోల్ బంకులో పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

టెక్కలి, మార్చి 25 (వార్త): టెక్కలిలోని సబ్ కలెక్టర్ ఫిలింగ్ స్టేషన్ (ప్రభుత్వ ఆధీనత ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్)లో వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతున్నట్లు ఆర్డీవో కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఒప్పంద లేదా అవుట్సోర్సింగ్ ప్రాతిపదిక పేరిట్టే ఈ నియామకాలో భాగంగా 2 మేనేజర్, 6 పంప్ ఆపరేటర్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మేనేజర్ పోస్టుకు డిగ్రీతో పాటు 15 ఏళ్ల అనుభవం, పంప్ ఆపరేటర్ పోస్టుకు పదో తరగతి ఉత్తీర్ణతతో పాటు 5 ఏళ్ల అనుభవం ఉండాలని వివరించారు. అభ్యర్థుల వయస్సు 20 నుండి 45 ఏళ్ల మధ్య ఉండాలని, ఎంపికైన వారు రోజుకు 12 గంటల షిఫ్ట్ పద్ధతిలో పనిచేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.అసక్తి గల అభ్యర్థులు తమ విద్యా అర్హతలు, అనుభవ ధృవీకరణ పత్రాలతో పాటు పాలేట్ పెరిమిషన్ సర్టిఫికెట్ మరియు ఇతర అవసరమైన పత్రాలతో ఈనెల 31లోపు టెక్కలి సబ్ కలెక్టరేట్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆర్డీవో సూచించారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులు ఎంపిక జరుగుతుందని, జాయింట్ కలెక్టర్ నేతృత్వంలోని కమిటీ నిర్ణయమే అంతిమమని ఆయన వెల్లడించారు. ఎంపికైన వారికి ఐటీఎంలో అధికారులచే ఇంధన నిర్వహణ, భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక శిక్షణ ఇంటూరన్నారు.

కంచిలిలో.. అంగరంగ వైభవంగా..

సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ

కంచిలి, మార్చి 25(వార్త) కంచిలి రైత్వే స్టేషన్ ఆవరణలో రెండు రోజులుగా నిర్వహించిన సీతారామ లక్ష్మణుల విగ్రహప్రతిష్ఠపన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. దశాబ్దాలుగా శ్రీరామనవమి ఉత్సవాలకు వేదిక నిలిచిన రైల్వే స్టేషన్ ఆవరణ లో గల రామ మందిరంలో రాతి విగ్రహాలతో పాటు పంచలోహ విగ్రహాలను ప్రతిష్ఠించబోతారు. గత రెండు మూడు రోజులుగా ఎందుకు సంబంధించిన వేదపండితుల ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ఆరోగింపులతో విగ్రహాల అభిషేకాలతో కనుల పండుగ బుధవారం జరిగిన ప్రతిష్ఠాపన కార్యక్రమం ద్వారా కంచిలి గ్రామం ఆధ్యాత్మిక శోభతో అలరారింది. వేలాది మంది భక్తులు సమక్షంలో వేదమంత్రాల సాక్షిగా విగ్రహాలను ప్రతిష్ఠించి కార్యక్రమాన్ని ఎంతో భక్తి పారవశ్యంతో నిర్వహించారు. శ్రీరామనవమి ఉత్సవాలకు అంకురార్పణ జరుగుతున్న వేళ కంచిలో చేపట్టిన ఇటువంటి కార్యక్రమానికి భక్తజన సందోహంతో రైల్వే స్టేషన్ ప్రాంగణం కిటకిటలాడింది. ఈ సందర్భంగా వేలాదిమందికి నిర్వహించిన

అన్న సమారాధన కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్, ఎమ్మెల్సీ నోట్ల రామారావు తదితర ప్రముఖులతో పాటు అనేక వర్గాలకు చెందిన ప్రముఖులంతా విచ్చేసి కార్యక్రమాన్ని కనులారా తిలకించారు. జైశ్రీరామ్ నినాదాలతో కంచిలి మండల కేంద్రం మారుమ్రోగింది.

సర్పంచ్ పదవి గ్రామాభివృద్ధికి పునాది

- ఎమ్మెల్యే బగ్గ రమణమూర్తి

జలుమూరు, మార్చి 25 (వార్త): గ్రామస్థాయిలో సర్పంచ్ పదవి అత్యంత గౌరవప్రదమైనదిగా, గ్రామాభివృద్ధికి కీలకమైనదిగా ఎమ్మెల్యే బగ్గ రమణమూర్తి పేర్కొన్నారు. జలుమూరు మండలంలోని సర్పంచుల పదవీకాల శ్రేణులో మూగాయసున్న నేవధ్యంలో మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాను పదవీ బాధ్యతలు స్వీకరించి 20 నెలలు గడిచినప్పటికీ రాజకీయ భేదాభిప్రాయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా మండల అభివృద్ధికి కృషి చేయడం శుభపరిణామమని అన్నారు. గ్రామ స్వరాజ్య సాధనలో సర్పంచుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజల అవసరాలను గుర్తించి సమగ్ర అభివృద్ధి దిశగా పని చేయాలని ఆయన సూచించారు. అనంతరం పలువురు సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు, ఎంపీడీవో బి. చిన్నముడు, తహసీల్దార్ జే. రామారావు తదితరులు పాల్గొన్నారు.

న్యాయం గెలిచింది.. నిజాయతీ నిలబడింది

-తెలుగుదేశం పార్టీ నాయకులు మాదారపు వెంకటేష్

- శ్రీకాకుళం మున్సిపల్ కమిషనర్

హనుమంతు కూర్మారావుకు అభినందన

శ్రీకాకుళం, మార్చి 25 (వార్త): అభివృద్ధి ప్రదాతలకు, పనిమంతులకు అర్థంకులు, అవరోధాలు, కొన్ని రోజులేనని, నిదరకు అంతిమ విజయం వారిదే నని శ్రీకాకుళం మున్సిపల్ కమిషనర్ హనుమంతు కూర్మారావు విషయంలో స్పష్టమైందని శ్రీకాకుళం జిల్లా నందమూరి బాలకృష్ణ మోక్షజ్ఞ ఫ్యాన్స్ అధ్యక్షుడు, జిల్లా ఎన్టీఆర్ మోక్షజ్ఞ సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు మాదారపు వెంకటేష్ అన్నారు. ఆయన విషయంలో గొప్ప నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా కమిషనర్ సస్పెండ్ అయినప్పటి నుంచి, ఆయనకు అండగా నిలిచి, తిరిగి రీ జాయినింగ్ శ్రీకాకుళం లోనే రావడానికి అన్ని విధాలుగా సహకరించిన రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి, ప్రజా నాయకులు కింజరాపు అచ్చెన్నాయుడు, గ్లోబల్ యంగ్ లీడర్, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రివర్యులు రామ్మోహన్‌నాయుడు, నిరంతర అభివృద్ధి క్రామికులు శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. "అన్ని అర్థంకులు, అవరోధాలు ఎదుర్కొని నీతి, నిజాయితీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ సిక్కోలు లో అన్ని వర్గాల అభిమానం, ఆదరణ, అండదండలు పొంది కదిలినఆకమిత్యంలో శ్రీకాకుళం నగర కార్పొరేషన్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన కూర్మారావుకు అభినందనలు తెలిపారు. కూలాలకు, మతాలకతీతంగా కూర్మారావుకు అండగా నిలిచిన పెద్దలు, యువత, విద్యార్థులు ఉద్యోగ వర్గాలు, ప్రజా సంఘాలు, పార్టీలు, యూపత్తు శ్రీకాకుళం ప్రజాసీకానికి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారికి ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

ఇంకెంతకాలం పలాసవ్వాలి?

-అభివృద్ధి ఫలాలు కొన్ని ప్రాంతాలకే పరిమితమా!!!

-ఏడు దశాబ్దాలు దాటిన ఇంకా సాగు - తాగునీరు అందని దుస్థితి!!!

-మద్యం మత్తులో యువశక్తిని నిర్వీర్యం చేస్తారా?

-పలసలు నివారణకు.. పారిశ్రామిక అభివృద్ధికి కారాచరణ చేయండి

-పలాస జిల్లా కేంద్రంగా ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి

ప్రముఖ సామాజిక వేత్త ప్రముఖ న్యాయవాది దువ్వాడ శ్రీధర్(బాబా)

పలస, మార్చి 25 (వార్త):పలాస గొరవంగా జీవించి దానికి, కనిన సదుపాయాలు అందుకునే విధంగా వారి శక్తి సామర్థ్యాలను పెంపొందించి గలగడమే అభివృద్ధి గా సామాజికవేత్తలు నిర్వచించినప్పటికీ, అందుకు భిన్నంగా సహజమైన ప్రకృతి వనరులు కలిగి ఉన్నప్పటికీ ఉద్దాన ప్రాంతం చాలా వెనుకబాటుతనానికి గురికావడానికి దారాపు ఏడు దశాబ్దాలకు పైగా పరిపాలిస్తున్న పాలక వర్గాల నిర్లక్ష్యమే కారణమని ప్రముఖ సామాజిక వేత్త, ప్రముఖ న్యాయవాది, పలాస జిల్లా కేంద్ర సాధన కమిటీ కన్వీనర్ దువ్వాడ శ్రీధర్(బాబా) ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం పలాసలో ఆయన తన నివాసం వద్ద మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర విభజన సందర్భంగా 2014 లో ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు బుందేల్ ఖండ్, లోలంగ్ ' కలహండి ' కోరాపుట్ తరహా ప్యాకేజీని కేంద్ర ప్రభుత్వం లిఖ్ త మేసినట్లు సంవత్సరానికి 50 కోట్లు రూపాయలు రెవ్వున కేటాయించినప్పటికీ, పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన ఈ హామీని మెసుకబడిన ఉద్దానం ప్రాంతంలో అమలు నోచుకోకపోవడం దువ్వాడ శ్రీధర్(బాబా) ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక అర్థిక సర్వే ప్రకారం దేశంలో సుమారు 15 కోట్ల మంది వలస కార్మికులు ఉంటే, వారిలో దాదాపు 30 లక్షల మంది ఉత్తరాంధ్రకు చెందిన వారు ఇగా, అందులో ఎభ్భయ శాతం మంది ఉద్దాన ప్రాంతాన్ని చెందిన వారిని ఆయన స్పష్టం చేశారు. ఒక్క శ్రీకాకుళం జిల్లాలోని 80 వేలకు పైగా వేసల వేటపై ఆధారపడిన మత్స్యకార కుటుంబాలు బాలు ఉన్నాయని, ప్రతి ఏడాది ఏప్రిల్ రాగానే వారిలో చాలామంది తమ కుటుంబాన్ని వదిలి వలస పోవుటలాని, మరికొందరు బతుకుదెరువు కోసం దేశ, విదేశాలకు వెళ్ళిపోతున్నారని, అందులో భవన నిర్మాణ కార్మికులు ఎక్కువగా ఉన్నారన్నారు. మత్స్యకారులే కాదు, ఇతర చాలా కులాలవారు బతుకుదెరువు కోసం తమిళనాడు, కేరళ, గుజరాత్, మహారాష్ట్ర, ఒడిస్సా, కర్ణాటక వంటి రాష్ట్రాలకు వలసల పోవడం తో ఉద్దాన వలసల అడ్డగా ముద్ర పడిందంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం వ్యవసాయం, పరిశ్రమలు, రెండింటిలోనూ శ్రీకాకుళం జిల్లా లో ఇచ్ఛాపురం నియోజకవర్గం రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన నియోజకవర్గం గా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వంలో నీతి ఆయోగ్ సంస్థ కూడా రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన జిల్లాలో శ్రీకాకుళం ఒకటని గుర్తించిందన్నారు. కాని కేంద్ర, రాష్ట్ర రాజకీయాల మధ్య ఇరుక్కుపోవడం వల్ల ఈ ప్రాంత అభివృద్ధికి కేటాయించిన నిధులు పక్కదారి పట్టడం వల్ల ఎళ్ళకర వేసిన గొంగళి అక్కడే ఉందన్నారు. పుట్టిన గడ్డపై బతుకు తెరువు కరువై ఉద్దాన ప్రజలు ఎన్నో ఏళ్లుగా వలసలు పోతున్నప్పటికీ, వీటిని లోతైన పరిశోధన గాని, పరిష్కార మార్గాలు గాని ఇంత వరకు కనుగొనబడలేదని, ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులకు వాటిపై మక్కువ లేదని ఆయన విమర్శించారు. అటువంటి వలసల్లో ఉద్దాన ప్రజల వలస ఒకటి. ఈ వలసలు నేటివి కావని, క్రీస్తు పూర్వం నుంచి ఇప్పటి ప్రజలు బతుకు తెరువు కోసం దక్షిణాఫ్రికా, బర్మా, మలేషియా, సింగపూర్, మారిషస్ వంటి దేశాలతో పాటు మనదేశంలో అండమాన్ నికోబార్ దీవులు, భిలాయ్, బెంగళూరు, చెన్నై, కలకత్తా, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వలసలు పోవడం పరిపాటిగా మారిందన్నారు. అయితే ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులకు వలస కార్మికులు గుర్తుకొస్తారని, వాళ్లను గ్రామాలకు రప్పించి వలస కార్మికుల చేత ఓట్లు వేయించుకొని , అధికారంలోకి వచ్చాక వాళ్లను విస్మరించడం ఉద్దాన వాసులకు కొత్త కాదన్నారు. ఉద్దాన వెనుకబాటు ప్రధానంగా గ్రామీణ పేదరికంలో కనబడుతూ ఉంటుందని, వ్యవసాయం అభివృద్ధి చెందేలా నూతన పద్ధతుల ఉక్కుడ ప్రోత్సహించబడలేదని , దానితో పాటుగా అనేక నీటి ప్రాజెక్టులు దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్నాయని దువ్వాడ శ్రీధర్ పేర్కొన్నారు. అభివృద్ధికి అత్యంత కీలకంగా ఉండే అక్షరాస్యత ఉత్తరాంధ్రలో గల ఉద్దాన ప్రాంతం లో తక్కువగా ఉందని, విద్యాసంస్థల స్థితి చాలా దయనీయంగా ఉందని, మానవ వనరుల అభివృద్ధి సూచికలో అన్ని జిల్లాల కంటే రాష్ట్రంలోనే అట్టడుగు స్థాయిలో ఈ ప్రాంతం ఉందన్నారు. జిల్లాల తలసరి ఆదాయం, జిల్లా ల సూల ఉత్పత్తి, మాతా శిశు మరణాలు, అక్షరాస్యత, పారిశ్రామిక అభివృద్ధి తోపాటు వివిధ అంశాలలో ఈ ప్రాంతం ఎంతో వెనుకబడి ఉందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు విషయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జరిగిన అన్యాయాలు, వివక్ష అనేవి విభజనంతరం ఆంధ్రప్రదేశ్ లో కూడా ఉత్తరాంధ్రకు చెందిన ఉద్దాన ప్రాంతానికి జరగడం అత్యంత బాధాకరమన్నారు. ఉత్తరాంధ్రలో 16 నదులు ఉన్నప్పటికీ, 207 టీఎంసీల అవసరమని, అయితే ప్రస్తుతం కేవలం నూరు టీఎంసీల నీరు మాత్రమే అందుకుంటుని, బదాచత్ కమిషన్ నివేదిక ప్రకారం భవిష్యత్తు అవసరాలకు 400 ఎంఐడిలా నీరు అవసరమవుతుందని, అందులో భాగంగా పంపర్రూర నదీ జలాలు ఇచ్ఛాపురం నియోజకవర్గానికి అందవలసి ఉన్నప్పటికీ, ఆ దిశగా పాలకవర్గాలు ప్రయత్నించకపోవడం వల్ల ఉద్దాన ప్రజలు తాగునీరు సమస్యతో అల్లాడిపోతూ, పాట్ల రేత పట్టుకొని లక్షలాది మంది వలస బాట పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీటి లభ్యతలో రాష్ట్రంలోనే అట్టడుగున ఉత్తరాంధ్ర జిల్లాలు ఉన్నాయని, మిగిలిన జిల్లాల కన్నా అత్యంత వర్షపాతం ఇక్కడ ఉన్నా, సాగునీరు, తాగునీరు, నీటి లభ్యత తక్కువగా ఉండడానికి కారణం నీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టక పోవడమేనని ఆయన విమర్శించారు. ఈ స్థితి మారకుండా సమగ్ర అభివృద్ధి సాధ్యం కాదని, దీనినే మార్చడమే ఉద్దాన ప్రాంత ప్రజల ప్రధాన ఎజెండా గా ఉందన్నారు. అంతేకాక మానవ వనరులు అత్యధికంగా ఉన్న ఉద్దాన ప్రాంతంలో యువతను మద్యం మహమ్మారి పీడిస్తుందని, ఈ మద్యానికి బానిసలుగా మద్యం సిండికేట్ వ్యవస్థ ప్రతి పల్లెలో విస్తరించిందా బెల్ట్ షాపులు ప్రోత్సహిస్తూ, ఎమ్మార్పీ కంటే మద్యాన్ని అధిక ధరలకు అక్రమంగా విక్రయించడమే కాకుండా, కల్తీ మద్యాన్ని కూడా ఈ సిండికేట్ లు విక్రయిస్తూ.. కొన్ని వందల కోట్ల రూపాయల మద్యం వ్యాపారం ముసుగులో దోపిడీ చేస్తున్నారని, ఎక్సైజ్ శాఖ మామూలు మత్తులో పడి వారు కూడా వారికో కుమ్మక్కయ్యారని దువ్వాడ శ్రీధర్(బాబా) ఆరోపించారు. ఈ సమస్యలు తీరాలంటే, విద్య, ఉద్యోగ, ఉపాధి, పారిశ్రామిక అభివృద్ధి, వైద్య ఆరోగ్య సామాజిక అంశాల్లో అభివృద్ధి సాధించాలంటే ఏకైక మార్గం పలాస జిల్లా కేంద్రంగా కూటమి ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని, ఇదే ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అని ఆయన స్పష్టం చేశారు. నియోజక వర్గాల పునర్విభజన కాకుముందే ప్రభుత్వం పేలుకోకపోతే, రాబున్న స్థానిక సంస్థ ఎన్నికలలోపే పాలకులు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని బాబా హెచ్చరించారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి

ఉపాధ్యాయులు కృషి చేయాలి

-ఆర్జేడీ విజయభాస్కర్

నరసన్నపేట, మార్చి 25 (వార్త): ప్రభుత్వ పాఠశాలల బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో కృషి చేయాలని ఆర్జేడీ విజయభాస్కర్ పిలుపునిచ్చారు. బుధవారం నరసన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. ఈ సేవత్యంలో ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తూ తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన సూచించారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణాపై

ఉక్కుపాదం మోపాలి

-జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్ ఖాన్

శ్రీకాకుళం, మార్చి 25 (వార్త): జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్ ఖాన్ ఆదేశించారు. బుధవారం ఆయన జిల్లా స్థాయి మాదకద్రవ్యాల సమన్వయ సమితి సమావేశం కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. ముఖ్యంగా విద్యాసంస్థల దరిదాపుల్లో నిఘా పెంచాలని, యువత మత్తుకు బానిస కాకుండా మృత్యంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మాదకద్రవ్యాల రవాణాకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ, పోలీస్, ఎక్సైజ్ శాఖలు సమన్వయంతో తనిఖీలు ముమ్మరం చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలో మాదకద్రవ్యాల విరియోగాన్ని హృస్థాగ అరికట్టడే లక్ష్యంగా అన్ని శాఖలు పని చేయాలని జేసీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రవాణా శాఖ నుండి డీటీసీ విజయసారథి, అదనపు ఎస్పీ కె. వి. రమణ, జాతీయ రహదారి ప్రాధికార సంస్థ ప్రాజెక్టు డైరక్టర్ అధికారులు, జిల్లా ఆగ్నిమాపక అధికారి మోహనరావు, జిల్లా ప్రజా రవాణా అధికారి సిహెచ్. అప్పలనారాయణ, డిఎంహెచ్ఓ డాక్టర్ కె. అనిత, ఎంవిఐ గంగాధర్ పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.

Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546